తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
ఆదివారం 25-8-2024 పేజీలు : 8

# ధరణితో వ్యవస్థ చిన్నాభిన్నం

- ఆ చట్టంతో రైతుల కన్నీళ్లు చూసినం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- ధరణి చట్టంతో దొరల కుటుంబానికే మేలు
- ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, వాకిటి, జీఎంఆర్

**వనపర్తి అర్బన్, ఆగస్టు 24:** గత ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్తో గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నా రు. శనివారం కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్లో ఆర్వోఆర్ 2024 చట్టంపై అభిప్రాయ సేకరణతో పాటు సలహాలు, సూచనల కోసం సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ.. గత ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన చట్టం వలన గ్రామీణ స్థాయిలో రైతులంతా అయోమయానికి గురయ్యారని అన్నారు. భూ యజమానుల హత్య లు, ఆత్మహత్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన పనికి కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్పైన పెట్రోల్ పోసి నిప్పంటించడంతో ఆమె మృతి చెందిందని గుర్తు చేశారు. అన్నదమ్ములు, భూ యజమానులు, కుటుంబ సభ్యుల మధ్య ధరణి చట్టం తీసుకువచ్చి ఎన్నో సమస్యలు సృష్టించి వారి జీవితాల తో చెలగాటమాడారని మండిపడ్డారు. ధరణి పోర్టల్లో ఏ చిన్న పొరపాటు జరిగినా సరిదిద్దేందుకు అవకాశం లేకపోవడంతో గత ప్రభుత్వ హయాం లో భూ పట్టాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వాటి ని సరిది ద్దేందుకు ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, మంత్రి వర్గం ముసాయిదా బిల్లు ప్రవేశ పెట్టడానికి ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ఈ చట్టాన్ని నాలుగు గోడల మధ్య కాకుండా ప్రభుత్వం మేధావులు, రైతులు, ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో చర్చించి వారి అభిప్రా యాలు కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నికల హామీలో ఇచ్చినట్లు కౌలు రైతుల సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. అంతకుముందు తెలంగాణ భూ హక్కుల చట్టం ముసాయిదా 2024 లో పొందుపరచాల్సిన అంశాలు ఏంటి, ధరణి పోర్టల్లో ఉన్న అంశాలు ఏంటి, 2020లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్త చట్టంలో చేయాల్సిన అంశాలపై నల్సార్లా యూనివర్సిటీ ప్రొఫెసర్ బువనీ సునీల్ ఒక్కొక్క అంశం మీద వివరించారు. సునీల్ మాట్లాడుతూ... 1936...

7




# చీకట్లో సెంట్రల్ లైటింగ్!

- ప్రమాదకరంగా స్విచ్ బోర్డు ప్యానల్స్ - చీకట్లో బాబు క్యాంపు ఏరియా
- జరుగుతున్న ప్రమాదాలు - ఆందోళనలో ప్రజలు



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** చుంచుపల్లి మండలంలో సెంట్రల్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. కొన్నిచోట్ల లైట్లు వెలగడం మరికొన్ని చోట్ల వెలగకపోవడం కారణంగా చిమ్మ చీకటి కమ్ముకోవడంతో రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. అంతేకాకుండా రాత్రి సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ సమస్య గత కొన్ని రోజులుగా ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల విమర్శలకు తావిస్తోంది. మండల పరిధిలోని బాబు క్యాంప్ ఏరియాలో సెంట్రల్ లైటింగ్ వెలుగులు కానరావడం లేదని ఆ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటున్న పలువురు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. ఇరువైపులా లైట్లలో ఒకటి వెలగడం మరొకటి వెలగకపోవడం ఇలా బాబు క్యాంప్ ఏరియా నుండి విద్యానగర్ గ్రామపంచాయతీ అవతల వరకు ఉందని ద్విచక్ర వాహనదారులతో పాటు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయా పంచాయతీల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రమాదకరంగా స్విచ్ బోర్డ్ ప్యానల్స్...**

చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంప్ ప్రాంతం నుండి విద్యానగర్ ఏరియా వైపుకు వెళ్లే జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా మారాయి. ప్యానెల్ బోర్డులలో స్విచ్ లతో పాటు వైర్లు సైతం వేలాడుతూ కనబడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ఆ వైర్లలోకి వర్షపు నీరు పోతున్న కారణంగా ప్రమాదం పొంచి ఉన్నది. ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మరమ్మత్తులు చేయిస్తా...**

బాబు క్యాంప్ ఏరియా నుండి విద్యానగర్ కాలనీ వరకు రహదారి మధ్యలో వేసిన సెంట్రల్ లైటింగ్ నుండి వెలుగులు రాకపోవడం విషయంపై ఆయా పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# శ్రావణమాసం సందర్భంగా అన్నదానం

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**



వనపర్తి జిల్లా కేంద్రంలో తిరుమలనాధ గుట్ట పైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూడో శనివారం సందర్భంగా వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అన్నదాత తోట శ్రీనివాసరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మధు విజయాల్ పొంగలి దాత ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమము ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వనపర్తి మండల రూలర్ ఎస్సై జలంధర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభంచారు దాదాపు 2000 ప్రజలకు అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ వనపర్తి జిల్లా చరిత్ర గల శ్రీశ్రీ తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఎన్నో దపాలుగా ఇక్కడ ఎమ్మెల్యే కి వినతి అందజేశామని మరి వారు స్పందించి రెండు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి నివేదికకు పంపించారని త్వరలో పర్యాటకంగా ప్రకటించి దాని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారని కానీ వనపర్తి నాయకులు కమిషనర్ కానీ చైర్మన్ గాని కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారనీ తిరుమలాయగుట్టపై ప్రజలకు దాహం తీర్చే పరిస్థితి కూడా కనబడుటలేదు చుట్టుముట్టు గ్రామాలు వేలమంది జనం వస్తుంటే కనీసం కనీస వసతులు ప్రభుత్వం వారు కూడా చేయడం జరగలే ప్రజలు ఎన్నో కష్టాలు పడి పాదయాత్ర చేస్తూదేవుని నమ్మకం పైన వచ్చి పాదయాత్రతో వస్తున్నారు వారికి కనీస వసతులు కూడా ప్రభుత్వం సమకూర్చలేదు మరి అదే విధంగా నాయకులు స్పందించినాలుగో శనివారం నాడు పెద్ద ఎత్తున వనపర్తి తిరుమలయ్య గుట్ట ప్రజలు వారి కోరికలు తీర్చుకోవడానికి వస్తుంటారు కాబట్టి ఇప్పటికైనా నాలుగో వారం ప్రజలకు కనీస వసతులు నీళ్లు మంచినీటి వసతి మూత్రశాలలు ఏర్పాటు చేయాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ పుష్ప వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ అరవింద్ ఎస్సీ మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షుడు చాణిక్య మధు పాల్గొన్నారు

# తాసిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా తాసిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటుందన్నారు. ఈ యాక్టివ్ ప్రకారం మొదటగా మొండిబకాయలు ఉన్న వ్యక్తికి ఫారం-%×% ద్వారా నోటీసు జారించేయడం జరుగుతుందని 15 రోజుల్లోగా ప్రభుత్వానికి కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఈ నోటీసు ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించని పక్షంలో ఫారం - 2 జారీ చేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించి తన చరాస్థిని తీసుకువెళ్ళని పక్షంలో ఫారం 3 జారీ చేసి చారాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేసేటప్పుడు తగు రీతిలో పంచనామా చేయడం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అనంతరం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఎలక్టర్ల మార్పులు చేర్పులు కొత్త ఓటర్ల వివరాలు సేకరించాలని అదేవిధంగా రికార్డులు సరిగ్గా నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. 1-1-2008 కంటే ముందు జన్మించిన వారందరినీ కొత్త ఎలక్టర్ల జాబితాలో చేర్చేందుకు ఫారం 6 ఇచ్చేవిధంగా బిఎల్ఓ లకు సూచనలు ఇవ్వాలన్నారు. స్పెషల్ సెమ్మరి డివిజన్లో కొత్త పోలింగ్ స్టేషన్లో ప్రతిపాదనలు రేషనల్లైజేషన్ ప్రతిపాదనలు చేయాలని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, ఆర్డీవో పద్మావతి, తహఃసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర కళాశాల పూర్వ వైభవానికి తీసుకురండి

### కాలేజీ ప్రిన్సిపాల్ కి కోటా శివశంకర్ వినతిపత్రం

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**

ఎంతో చరిత్ర కలిగిన శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అభివృద్ధికి పూర్వ వైభవానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వంతోపాటు అధికారులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నాయకుడు కోటా శివశంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నప్పయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కోటా శివశంకర్ మాట్లాడుతూ రామచంద్ర కాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కొందరు రాజకీయ కుట్రలతో నాశనం చేస్తున్నారని ఇది బాధాకరమన్నారు. కాలేజీ ఆవరణలో ఉన్న పాత భవనాలను తొలగించి కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి కాలేజీ అభివృద్ధికి నిధులు ఇవ్వడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోట శివశంకర్ కోరారు.



## అయ్యప్ప స్వామి గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత వడ్డేపల్లి**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ లో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు 18 సెంట్లు స్థలం దాతగా ఇచ్చినటువంటి సూర్య ప్రకాష్ ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ విజయుడు,మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,యుగంధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**అక్షర విజేత భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాచలం.జిల్లాఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలంలో పట్టణ కమిటీ సమావేశం జరిగింది.నాదెల లీలావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ, సెప్టెంబర్ 12వ తారీఖున అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా మహాసభలు భద్రాచలంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదం చేయాలని మహిళలందరికీ పిలుపునివ్వడం జరిగింది. మహిళలపై అత్యాచారాలు ,హత్యలు ఎక్కువగా జరుగుతు న్నాయి వీటి అన్నిటి మీద మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు.చేస్తున్నప్పటికీ ఈ హత్యలు,అత్యాచారాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఈ మహాసభలో మహిళ చట్టాలపై పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది .మహిళలు పైన జరిగే అగత్యాల కు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని.మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, చట్టాలు అమలు చేసే దానిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్.జి జీవన్ జ్యోతి,మచ్చా రమ,జి రాధా,ఎం సుబ్బలక్ష్మి, గౌతమి ఏ జే.వి పుణ్యవతి. టౌన్ కమిటీ సభ్యులు కే రమణ, ఎస్కే చోటమ్మ.పి లక్ష్మీకాంత,డి నాగలక్ష్మి ,ఎం లింగమ్మ, గణపతమ్మ,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

### డ్రంక్ అండ్ డ్రైవ్ లో మందు తాగినట్లు నిరూపణ అయితే శిక్ష తప్పదు సీఐ అశోక్ రెడ్డి

**అక్షర విజేత అశ్వాపురం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్లో సీ.ఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సి.ఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్ కట్టాలని, రోడ్ ట్యాక్స్ చెల్లించాలని, లైసెన్స్ ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోరాదని, వాహనాలను అతివేగంగా నడపరా దన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపడం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

**అక్షర విజేత వడ్డేపల్లి**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండల కేంద్రంలో కృష్ణాటమి వేడుకలు శ్రీ రాఘవేంద్ర హై స్కూల్‌లో కృష్ణుని జన్మదినం సందర్భంగా ఘనంగా జరుపు కున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక,రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టు కున్నారు.వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చట గొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.పాఠశాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలకరస్పాండెంట్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**



పండుగలు మనుషుల్లో ఐక్యతను పెంచడంతో పాటుగా సంతోషం ఆనందాన్నిస్తాయని బొమ్మనపల్లి ప్రాథమిక పాఠ శాల హెచ్ఎం ఎం.జ్యోతిరాణి అన్నారు. శనివారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎం జ్యోతిరాణి మాట్లాడుతూ పండుగ వచ్చిందంటే ప్రతి ఒక్కరిలో ఎనలేని ఆనందం ఉంటుందని ఆ సమయంలో కష్టసుఖాలు మర్చిపోవడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పండుగలను అందరూ ఐక్యంగా ఉండి సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పండుగల విశిష్టత గురించి తెలిపేందుకే ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, సిఆర్పి అబ్బుయ్య, టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ విజయ్

**అక్షర విజేత తల్లాడ:**



ప్రభుత్వ విప్, అలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా తల్లాడ మండల అక్షర విజేత రిపోర్టర్ శనివారం యాదగిరిగుట్ట క్యాంప్ ఆఫీస్ లో వారిని కలిసి గడిచిన ఎమ్మెల్యే ఎన్నికలలో గెలుపొంది, ప్రభుత్వ విప్ గా పదవి పొందిన ఐలయ్యకు విజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. రిపోర్టర్ గా మంచి స్థాయికి వెళ్లాలని ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.

# ఘనంగా న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**అక్షర విజేత అయిజ**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాల లో కరస్పాండెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చిన్నారులు ఉట్టిని పలగొట్టి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ఇప్పుడున్న పిల్లలకు మన పండగల గురించి వాటి ప్రాముఖ్యత తెలియజేయాలని మరియు విద్యతో పాటు ఆటలు,పాటలు ఎంతో అవసరమన్నారు ప్రతీ పండగకు సబందించి వాటి ప్రాముఖ్యత పిల్లలకు తెలిసేలా ఇలా కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వహించడం సంతోషం గా ఉందని ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు కూడా తెలుస్తాయి అన్నారు శ్రావణమాసం అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే పర్వదినం శీకృష్ణాష్టమి అని అన్నారు,"కృష్ణం వందే జగద్గురుమ్" అని సకల జాతులవారూ ఆ పరమాత్మను స్తుతిస్తారు,ధర్మమునకు హాని, జరిగినప్పుడు అధర్మం వృద్దినందునో ధర్మరక్షకుడు శ్రీకృష్ణుడు తనను తానే సృజించుకొంటాడు అని తెలిపారుఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటేశ్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం పై

# విమర్శలు చేయడం సిగ్గుచేటు : పాలకుర్తి రవి

**అక్షర విజేత.అశ్వారావుపేట**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలం.ఎస్సిసెల్ అధ్యక్షులు పాలకుర్తి.రవి మాట్లాడుతూ, ఉమ్మడిఖమ్మం జిల్లా లోని బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది.లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మాని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని గుర్తించాలి. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారు. గత మీ ప్రభుత్వం లో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా.మీరు లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకు ల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నాయకత్వములో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము. అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకు లలో జమ చేసినారు.ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంద. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ జరుగుతుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగింది 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగింది.ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలేదు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మిగిలిన అర్హులు అయినా రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుంది. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని అన్ని బ్యాంకు లను ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని.బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుంది. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరుతున్నాము. కొంత మంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు ఏందుకు మాట్లాడలేదో తెలపాలి. అని అన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమ్మేళనం జయప్రదం చేయండి

**జెట్టి. సూర్యనారాయణ,జెట్టి వెంకటస్వామి మాల కమ్యూనిటీ నాయకులు**

**అక్షర విజేత వీపనగండ్ల:**





గత కొన్నేళ్లుగా మన కళ్ళ ముందే జరుగుతున్న ఎన్నో దుస్సంఘటనలకు సాక్షులుగా మిగిలి, అబద్ధాలు నిజాలుగా వక్రీకరించినా, దుర్భాషలాడినా, మౌనంగా వుండటం వల్ల జరగాల్సింది జరిగిపోయింది. మొసలి కన్నీరును చూసి న్యాయమే అన్యాయం చేసింది. ఇంకా మౌనం వీడకపోతే విద్యావంతులు, బుద్ధిజీవులు అనుకుంటున్న మనలను జాతి క్షమించదు. ఇకనైనా మేల్కొందాం జాతిని నిర్వీర్యం చేసే కుట్రలను ఎదుర్కొందాం. అని మల కమ్యూనిటీ నాయకులు సూర్యనారాయణ వెంకటస్వామి అన్నారు. నాయకులు రాజకీయ క్రీనీడలనుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం. ఆదివారం ఉదయం 10:00 గంటలకు సుఖ జీవన్ రెడ్డి గార్డెన్స్ ఉయ్యాలవాడ నాగర్ కర్నూల్ ఫంక్షన్ హాల్ యందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ యువకుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ గురించి సమాలోచనలు చేయవలెనని నాగర్ కర్నూల్ మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్ణయించింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా గుడిసెల వివేకానంద్ మాజీ ఎంపీ చెన్నూరు ఎమ్మెల్యే , కె ఆర్ నాగరాజు రిటైర్డ్ ఎస్పి,వర్ధన్న పేట ఎమ్మెల్యే దిగంబర్ కాంబ్లే ఎస్ ఎస్ డి, నేషనల్ కన్వీనర్ విచ్చేయు చున్నారు. ఇందులో వివిధ అంశాలను, ప్రస్తుత సమస్యలను పరిష్కార మార్గాలను, తదుపరి కార్యక్రమానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. సమస్య తీవ్రతను గమనించి, భావించి, సకాలంలో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని, భవిష్యత్ కార్యాచరణలో భాగస్వాములై మన ముందున్న సమస్యకు సమిష్టిగా పరిష్కారం చేయుటకు ముందుకు సాగుతామని కోరుతూ నేడు నాగర్ కర్నూల్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు సూర్యనారాయణ వెంకటస్వామి కోరారు.

# జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను వందశాతం అమలు చేయాలి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**




**అక్షర విజేత,నిర్మల్ ప్రతినిధి :**
ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ సమావేశ మందిరంలో ఎంపీ నగేష్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే లు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావ్ రావ్ పాటిల్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ సత్యం సహా జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలకు సంబంధించి పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణాభివృద్ధి, మెప్మా, బీఎస్ ఎన్ఎల్, ఆర్అండ్ బీ, ఐటీడీఏ, జిల్లా పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య, ఆరోగ్య, మహిళా, శిశు సంక్షేమం, నీటిపారుదల, మున్సిపల్ తదితర శాఖలు పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జాబు కార్డు కలిగిన ప్రతికూలికి 100 రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు. అర్హులైన వారికి పింఛన్ల మంజూరు తో పాటు సదరం క్యాంపులు చేపట్టి ధ్రువపత్రాలను మంజూరు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అర్హులైన కుల వృత్తుల వారందరికీ రుణాలు మంజూరు చేయాలని సూచించారు. గిరి జన గ్రామాల్లో పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలనీ సూచించారు. నిర్దేశిత ప్రాంతాల్లో వెంటనే బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. పీఎం అమ్మ ఆదర్శ గ్రామ యోజన, అమృత్ పథకంలో మరుగుదొడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని సూచించారు. పీఎం అమ్మ ఆదర్శ గ్రామ యోజన, అమృత్ పథకంలో మరుగుదొడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని సూచించారు. జిల్లాలోని మారుమూల గ్రామాలకు సింగిల్ ఫేజ్ నుండి 3 ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా ప్రతి గ్రామానికి బీటీ రోడ్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ ప్రగతి పనులకు వేగవంతం చేయాలని సూచించారు. రుణ మాఫీ కానీ అర్హులైన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించామని వివరించారు. శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కడ్తాల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. సోన్ జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టి వర్షపు నీరు సమీప ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ ని ఆదేశించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడిన వారికీ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు.ముధోల్ శాసనసభ్యులు రామారావు పాటిల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, మిషన్ భగీరథ పైపులైను మరమ్మతులు చేపట్టి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో సాగు భూములకు రహదారి సౌకర్యం కల్పించేలా పనులు చేపట్టాలని డి ఆర్ డి ఓ పిడిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు విజయ లక్ష్మి, గోవింద్, బాబురావు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, శంకరయ్య, అశోక్ కుమార్, రాజేందర్, సి ఎస్ రావ్, నరసింహ రెడ్డి, సుభాష్, సందీప్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**
సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్. ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరీ గురైన 57 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్.వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్.వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. 2024 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 878 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారులను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సీఈఐఆర్.ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సీఈఐఆర్.వెబ్సైట్లో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ. నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందని అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బంది, సి ఈఐఆర్. టీం లను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ యోనస్ అలి, ఐటీ సెల్ ఇన్చార్జి పెర్సీస్ ఎస్బ మరియు ఐటీ సెల్ సిబ్బంది శ్రీనివాస్,రామ కృష్ణ,నరేందర్, శ్రీనివాస్,రాజేశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత మల్దకల్**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని తాటికుంట రాంచంద్రారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ హాజరై ప్రారంభించారు. అంతకు ముందు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,నాగేంద్ర యాదవ్, రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప నాయక్,తాటికుంట ఆంజనేయులు, సిక్కిల మల్దకల్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పరుశరాముడు, చిన్నకిష్టన్న,రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు ఉన్నారు

## పలు వివాహ,రిసెప్షన్ వేడుకలకు
# హాజరైన మాజీ జడ్పీటీసీ

**అక్షర విజేత గట్టు:**



జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన ప్రకాష్ వెడ్స్ సృజన ల వివాహ వేడుకకు,బల్గెర గ్రామానికి చెందిన వడ్ల కాళప్ప ఆచారి కుమార్తె గాయత్రి వెడ్స్ మహేష్ ఆచారిల రిసెప్షన్ వేడుకకు హాజరై,నూతన వధూవరులను,అక్షింతలు, వేసి,ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం,మల్దకల్ లోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు టీచర్ రాజుసాగర్ కుమారుడి కేశఖండన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిష్టప్ప,మాజీ సర్పంచ్ సామేలు,జనార్దన్,బాసు గోపాల్, శాంతప్ప, పొగాకు, ఈరన్న, దళిత బంధు రాజు,బాసు బొజ్జయ్య, రాము,దేవిడ్,లోకేష్,రాజ్ గోపాల్, డీలర్ నాయుడు,నల్లగట్ట రాము, డిలర్ రాజు అలీ,సురేష్,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు
# పూడ్చిన ట్రాఫిక్ హోంగార్డ్

**అక్షర విజేత ఖమ్మం టౌన్**



నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఇటీవల వర్షాలకు ప్రధాన రహదారి నేషనల్ హైవే పై గుంతలు ఏర్పడినవి. దీంతో ప్రయాణికులు వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను గుర్తించిన డ్యూటీలోనే ట్రాఫిక్ హోంగార్డ్ బొప్పిడి నాగేశ్వరరావు శనివారం రాళ్లు మట్టితో ఆ గుంతలను పూడ్చి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ సంద ర్భంగా వాహనదారులు హోంగార్డుకు అభినందనలు తెలిపారు. సామాజిక బాధ్యతగా రోడ్డుపై గుంతల పూడ్చి పలువురి చేత శభాష్ అనిపించుకున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**అక్షర విజేత గద్వాల్ టౌన్**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టిదొడ్డి మండలంపరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదా రులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు చక్రధర్ రావు, రాధాకృష్ణారెడ్డి, నాగన్న,నర్సింహులు, శివారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాన్ని సందర్శించిన ఆర్‌డిఓ, గట్టు తహసీల్దార్

**అక్షర విజేత గట్టు**



గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామానికి వరద ముంపు ఉన్న దృశ్య గ్రామం నుంచి నీరు బయటకి వెళ్లే విధంగా పనులను ప్రారంభించగా ఇట్టి పనులను లింగాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు అడ్డుకోవడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక గట్టు మాజీ జె ఎంపీపీ విజయ్ కుమార్ స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి తెలపడం జరిగింది. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి ఆర్ డి ఓ గట్టు తాసిల్దార్ అధికారులు సందర్శించి రిజర్వాయర్ లోని వర్షపు నీరుని బయటకి పంపే విధంగా రిజర్వాయర్ కింద ఉన్న రైతులతో మాట్లాడి ఒప్పించి కాలువ తీసి నీటిని బయటకు పంపే విధంగా హిటాచి కొక్లోయినర్ ద్వారా పనులను ప్రారంభించడం జరిగింది దీన్ని వల్ల చిన్నోని పల్లి గ్రామానికి వర్షపు వరద నీటి వల్ల వచ్చే ముంపునకు గురయ్యే అవకాశం ఉండేది ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టు తాసిల్దార్ సరిత రాణి ఆర్ ఐ రాజు ఆర్ ఆర్ ఏ ఈ ఉపేందర్ మండల్ సర్వేర్లు బ్రాహ్మయ,నరసింహులు, రెవిన్యూ సిబ్బంది, కాంట్రాక్టర్ సునీల్ గారు రైతులు పాల్గొనడం జరిగింది.

## గద్వాల నుండి రాయచూర్‌కి బస్సులేక రాక ప్రయాణికులు ఇబ్బందులు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

జిల్లా కేంద్రంనుండి రాయచూర్ కి వెళ్లవలసిన బస్సు ఉదయం 8.00 గంటలకు రావలసిన బస్సు 9.00 గంటలు దాటిన కూడా ఒక్క బస్సు కూడా అందుబాటులో లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు. స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లవలసిన, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తీవ్ర సరైన సమయానికి బస్సు లేకపోవడంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. చివరకు ఏది అందుబాటులో లేకపోవ డంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రయాణికులు. బస్సులు అందుబాటులో లేని విషయాన్ని డిఎం దృష్టికి వెళ్లాలిం దిగా బస్ కంట్రోలర్ కు తెలిపినప్పటికీ నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడం జరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. డిపో మేనేజర్స్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మున్నూరు కాపు కార్పోరేషన్‌కు నిధులు వెంటనే విడుదల చేయాలి

**మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్**



**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పిలుపులో భాగంగా మున్నూరు కాపులు మౌన దీక్ష చేసారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మున్నూరు కాపులకు కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటన చేసి సుమారు 6 నెలలు అయినప్పటికీ ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్లో మున్నూరు కాపు సంఘం విద్యార్థుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్ల రూపాయల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మారిశెట్టి వెంకటేశ్వరరావు కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల నరేష్, మున్నూరు కాపు సంఘం మండల కార్యదర్శి దేగల హరిప్రసాద్, కొరట్లగూడెం గ్రామ అధ్యక్షుడు మంకెనపల్లి రాము, నేలకొండపల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు దేగల నరసింహారావు, ఏనుగుల శ్రీనువాసరావు, ఆకుల హరిప్రసాద్, సత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంగడ్డ ప్రజల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా సరితమ్మ

**జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ**



**అక్షయ విజేత గద్వాల్ టౌన్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా గుర్రంగడ్డ ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం గద్వాల మండలం పరిధిలోని గుర్రంగడ్డ గ్రామాన్ని మరియు తన హయాంలో జెడ్పి నిధుల మంజూరు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్, బిసి కమిటీ హాల్ లను సందర్శించేందు బీరెల్లీ ఒడ్డున నుంచి గుర్రంగడ్డ గ్రామానికి బోటు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రయాణం చేశారు. గ్రామంలోని నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని,మొక్కులు నాటి గ్రామస్థులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గుర్రంగడ్డ గ్రామానికి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన న్యాయం జరుగుతుందని ఆశతో ఎదురు చూస్తున్నట్లు గ్రామస్థులు సరితమ్మకు తెలిపారు.సరితమ్మ మాట్లాడుతూ గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడానికి త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి గుర్రంగడ్డ ప్రజల యొక్క ప్రధాన సమస్య అయిన బ్రిడ్జ్ పనులను పూర్తి చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేర్చడానికి కృషి చేస్తానని సరితమ్మ గ్రామస్థులకు హామీ ఇచ్చారు... అలాగే బిసి కమిటీ హాల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు, శ్రీనివాస్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, అల్వాల రాజశేఖరరెడ్డి,నాగేంద్ర యాదవ్,కుర్మన్న,జయన్న, ఈదన్న,మన్యం, శాంతన్న,జమ్మిచేడు సురేష్, వెంకటన్న,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, కుర్మన్న, ప్రభాకర్ రెడ్డి,రాజశేఖర్, ఆనంద్, తిమోతి,అనంతపురం రాముడు, ఆంజనేయులు, ఇమ్మనేయిల్,బిల్డర్ రామకృష్ణ, రవీందర్ రెడ్డి, తిమ్మరెడ్డి,లక్ష్మణ్ గ్రామస్థులు ఉన్నారు.

# జిల్లాలోని ప్రాజెక్టులను కలెక్టర్ పర్యటన



**అక్షర విజేత ధరూర్**

జూరాల ప్రాజెక్టుతో పాటు గూడెందొడ్డి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్, పంప్ హౌస్ లను సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం ఎంత ఉంటుంది, నీటిని విడుదల చేయు విధానం, ఖరీఫ్ రబీ సీజన్ కు ఆయకట్టుకు నేటి విడుదల చేసే విధానం తదితర వివరాలను ఇంజనీర్లతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు జిల్లా కలెక్టర్కు వివరిస్తూ జూరాల ప్రాజెక్టు పూర్తి నేటి సామర్థ్యం 9.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిలువ 9.481 టిఎంసీ గలదని తెలిపారు. అలమట్టి నారాయణపూర్ డ్యామ్ ల నుండి నీటి విడుదల తర్వాత , ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో నీటిని కిందికి విడుదల చేయడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం 10 గేట్లను తెరిచి 41 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, అలాగే పవర్ జనరేషన్ కోసం 37 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నెట్టంపాడుకు లిఫ్ట్ చేస్తున్న కెనాల్ ను కలెక్టర్ పరిశీలించారు.గూడెం దొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రిజర్వాయర్ కింద 6 వేల ఎకరాలకు ఆయకట్టు ఉందని, 1.190 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 1.190 టిఎంసి ల నుండి 10 టీఎంసీల వరకు నీటి సామర్థ్యాన్ని పెంచాలనుకుంటే దాదాపుగా 300 ఎకరాల అవసరం ఉంటుందని, ఎందుకు వేల కోట్ల నిధులు అవసరం పడుతుందని ఇంజనీర్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా స్టేజ్ - 1, స్టేజ్ - 2 పంప్ హౌస్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇరిగేషన్ ఇంజనీర్లు ఈ ఈ రహీముద్దీన్, డ్యామ్ ఈ ఈ జుబేర్, డి ఈ ప్రవీణ్ కుమార్ ఇతర ఇరిగేషన్ అధికారులు, ఏఈ లు పాల్గొన్నారు

# ధరణిని భూమాతలో కొన్ని సవరణ చేయాలి

**-తెలంగాణ హక్కుల రికార్డు ముసాయిదా బిల్లును సవారించాలి.**

**-భూమాత చట్టం ద్వారా సాగులో ఉన్నవారు హక్కులు కోల్పోయారు.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**

తెలంగాణ హక్కుల రికార్డు ముసాయిదా బిల్లుపై అవగాహన, చర్చ, సూచనల జిల్లా సదస్సు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిని భూమాతగా మారుస్తూ 20 సెక్షన్లతో చట్టాన్ని రూపొందించి ముసాయిధను విడుదల చేసి చర్చ పెట్టడం మంచి ప్రోగ్రామ్ అన్నారు. ఈ ముసాయిదలో గత ధరణిలో పాస్ పుస్తకాల చట్టం 1971 లోని సెక్షన్ 26న రద్దు చేశారు. దానివలన రెవెన్యూ రికార్డులలో భూ యజమాని లేదా పట్టేదారకు మాత్రమే పాస్ పుస్తకం ఇస్తారు. దానివల్ల పట్టేదారు లేకుండా దశాబ్దాల తరబడి సాగులో ఉన్నవారు వారు హక్కులు కోల్పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాత హక్కులను పునరుద్ధరిస్తామని ప్రకటించింది, కానీ, కాంగ్రెస్ ముసాయిదా చట్టంలో సాగుదారుల హక్కులు కల్పించలేదు, దీనివల్ల కౌదారులు చాలా నష్టం జరుగుతుంది, 2011 అధికృత రైతుల చట్టాన్ని పునరుద్ధరించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, పంట రుణాలు, పంటల బీమా, పకృతి వైపరీత్యాల నష్ట పరిహారం కల్పించాలన్నారు. కాస్తు కాలాని కొనసాగించాలన్నారు. సెక్షన్ 3 లోని అసైన్డ్ చేసిన భూములకు పాస్ పుస్తకాలు



ఇవ్వాలన్నారు. ఆర్ఓఆర్ జాబితాను గ్రామాల వారిగా తయారు చేయాలన్నారు.భూ సమస్యలు పరిష్కారం కావాలంటే భూమిని కొత్తగా సర్వే చేసి, కొత్త నెంబర్లు ఇవ్వాలన్నారు. సాదా బైనామ భూములను గతంలో దరఖాస్తులు పరిష్కరించి కొత్తవి కూడా పరిష్కరించాలన్నారు. తాసిల్దార్, ఆర్డీవోకు వ్యతిరేకంగా ఎవరైనా అప్పై చేయదలచుకున్నచో,మొదట జిల్లా కలెక్టర్ తదుపరి సీసీఎల్కు మాత్రమే అనేది సెక్షన్ 14 లో ఉంది, దీని సవరణ చేస్తూ జిల్లాలో ఒక నోడల్ అధికారిని, మండల స్థాయిలో ఒక నోడల్ అధికారాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ముసాయిదను ప్రతి గ్రామంలో గ్రామస్థాయి సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.

# రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**నీటిపారుదుల శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నదాతలు ఏదైనా సమస్య తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘా రెడ్డి గారు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు శనివారం ఎమ్మెల్యే ఆ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టే, గతంలో చేపట్టిన కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కర్నె తాండ లిఫ్ట్ కు సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు గణపురం మండలం మామిడిమడ గ్రామ నేరేడు చెరువు పనులను వేగవంతం చేయాలన్నారు మామిడి మాడ గ్రామానికి చూడాలన్నారు కెనాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్లు కాలువలు పై బ్రిడ్జి నిర్మాణాల ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేయలన్నారు డి8డి2 ,ఎం.ఎల్ 3, ఖాన్ చెరువు పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు రేవల్లి మండలం తలుపునూరు తాండ 6%కూ% రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు పి జె పి పంటకాలాను ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్కపరచాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు కార్యక్రమంలో ఈ ఈ మధుసూదన్ డిసి లు, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాభరోసా ప్రభుత్వం

**ఖమ్మం మున్సిపల్ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ**

**అక్షర విజేత ఖమ్మం:**



ప్రజా సమస్యలన్నింటిని కాంగ్రెసు సర్కార్ పరిష్కరిస్తుందని ఖమ్మం నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. తుమ్మల పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని నీరజ వివరించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ 46,48 డివిజన్లు వారికి రామాలయం గుడి దగ్గర సారధి నగరలో 35, 36 డివిజన్లు ఉమెన్స్ కాలేజ్ ఆడిటోరియం లో 30,32,33 గాంధీనగర్ లోని గాంధీ బొమ్మ సెంటర్లో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మొత్తం 33 మందికి చెక్కులు పంపిణీ జరిగిందన్నారు. ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావుప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్యక్రమంలో 3 టౌన్ ఏరియా కోఆర్డినటర్స్ కమిటీ సభ్యులు నీలం కృష్ణ ,కల్వకుంట్ల గోపాల్, ఎస్.టీ సెల్ నగర అధ్యక్షులు డి.శంకర్ నాయక్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ ,కోసూరి రమేష్ గౌడ్ ,నున్న మాధవ రావు,సింగం అంజయ్య, సాదె శంకర్,బొమ్మ ఉదయ్,అర్వపల్లి శివ, దనాల రమణ,బొజెండ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీను, బాదె రవి,నున్న సత్యనారాయణ,దివ్య, శ్రీశైలం, టి.రవి,ఎ.సాయి కిరణ్, ఎస్ కె జాకీర్, కె.భద్రయ్య,శ్రీనివాస్,కడలి పరబ్రహ్మం, గుడెపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# షాక్ సర్క్యూట్ కిరాణం దగ్ధం

**ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**



వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తాలో శ్రీరామ ఆంజనేయ కిరాణం షాపు షాక్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన షాపును పరిశీలించి కిరాణం షాప్ ఓనర్ కృష్ణ దగ్గర నుండి అన్ని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. భారీ ఆస్తి నష్టం జరిగిందని కిరాణం షాప్ ఓనర్ ఎం కృష్ణ ఎమ్మెల్యే మేఘా రెడ్డికి తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే కిరాణం షాప్ ఓనర్ కృష్ణకి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ హౌజ్ రెవెన్యూ కోర్టువాయిదాకి హాజరైన ఖమ్మం మాజీ విద్యార్థి సంఘం నేతలు

**అక్షర విజేత ఖమ్మం :**




12 సంవత్సరాల తర్వాత ఢిల్లీ హౌజ్ రెవెన్యూ జిల్లా కోర్టు కేరళ , పశ్చిమ బెంగాల్,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ కు చెందిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ప్రస్తుత ఎంపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్ తో సహా 10 మంది సుదీర్ఘ కాలం తర్వాత మెజిస్ట్రేట్ ఎదుట హాజరైయ్యారు.2013 జూన్ 13 న అప్పటి కేరళ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ నేతృత్వం లో జరిగిన సోలార్ పవర్ స్కాం లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసి అక్రమ కేసు నమోదు చేసి 72 రోజులు ఢిల్లీ తీహార్ జైలుకు తరలించారు. తీహార్ జైల్లో తెలంగాణ కు చెందిన పగడాల లక్ష్మయ్య, ప్రస్తుత రైతూ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, ఖమ్మం జిల్లా కు చెందిన అప్పటి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రస్తుత ఓ న్యూస్ ఛానల్ బ్యూరో మందుల ఉపేందర్ కేసు వాయిదా నిమ్మితం ఢిల్లీ హౌజ్ రెవెన్యూ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరైయ్యారు. దేశ ద్రోహులుగా,అవినీతి,అక్రమాలు, చేసిన ముద్దాయిలు లాగా విద్యార్థి సంఘం నాయకులను ట్రీట్ చెయ్యడం జైలు, కోర్టు కు తరలించడం పై పలువురు అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. మొక్కోవనే దీక్ష తో ఉద్యమ స్ఫూర్తి నీ కనబరుస్తున్న ఉద్యమ నాయకులు ఉపేందర్, శోభన్ పలువురు అభినందిస్తున్నారు.

# కోదాడ ఇన్చార్జి తహసీల్దారు సూరయ్యను సన్మానించిన ఫాస్టర్స్ నాయకులు

**అక్షరవిజేత కోదాడ**



గత కొంతకాలంగా రెవిన్యూ డిపార్ట్మెంట్లో వివిధ హెూదాలో పని చేసి డిప్యూటీ తాసిల్దారుగా వున్న సూరయ్యను కోదాడ ఇన్చార్జి తాసిల్దారుగా అపాయింట్ అయిన సందర్భంగా కోదాడ యూనిటైడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారింకా ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మేలులు చేయాలని అలాగే క్రైస్తవ సమాజానికి కావలసిన యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య అన్నారు. కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ సిహెచ్ లూకా కుమార్, కోర్ కమిటీ మెంబర్ జి ఆర్ అబ్రహం, కో ఆర్డినేటర్ ఎం సుందర్ రావు, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ రాజేష్, టౌన్ ప్రెసిడెంట్ కే ప్రభుదాస్, మండల ప్రెసిడెంట్ శాంత వర్ధన్, టౌన్ సెక్రటరి హైరీగుమ్స్, సలహాదారులు పాండు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**పాల్గొన్న విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**

భైంసా పట్టణంలోని స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో పండగ వాతావరణం తలపించే విధంగా కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థులు జరుపుకున్నారు. దశావతారాలలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు గోపిక కృష్ణుని అలంకరణలతో ఆకట్టుకున్నారు విద్యార్థులు ఉట్టి వేడుకల్లో ఆనంద ఉత్సవాన్ని ప్రదర్శించి ఉట్టిని కొట్టారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుక చాలా విశిష్టమైన చరిత్ర గలదని శ్రీకృష్ణుని తల్లి ప్రేమకు నిర్వచనంగా ప్రేమ ఆప్యాయతకు ప్రతిబింబమని శ్రీకృష్ణుని చిలిపి చేష్టలు ఆలోచింపజేస్తాయని ఆనందాన్ని వెదజల్లుతాయని శ్రీకృష్ణ జన్మ వృత్తాంతం చాలా కీలకమైన ఘట్టమని వివరించారు ధర్మ పోరాటానికి శ్రీకృష్ణుడు చేసిన కృషి నేటికీ నిదర్శనం అని తెలియజేశారు వారి చరిత్ర ఆధారంగా రచించిన శ్రీమద్ భగవద్గీత వరించడం వలన పలు రోగాల నుండి విముక్తి పొందుతున్నామని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.జి.ఆర్ పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి సంబరాలు

**అక్షర విజేత అయిజ**



అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణం లో,శ్రీ కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని బిజిఆర్ పాఠశాలలో శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషాధారణలతో విద్యార్థినీ విద్యార్థులు అలరించారు. కరస్పాండెంట్ శ్రీ ఎస్,బాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీ కృష్ణుని జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరణితో వ్యవస్థ...(మొదటిపేజీ తరువాయి)

ంచి ఇప్పటి వరకు ఆరు భూ చట్టాలను తీసుకొచ్చారని తెలిపారు. 2020లో తెచ్చిన ధర ణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చిపడ్డాయన్నారు. కొన్ని లక్షల ఎకరా లు భూమి పార్ట్ బీలో చేరిపోయిందని భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారుల వద్ద ఎలాంటి అధికారం లేకుండా పోయిందన్నారు. అన్ని సమస్యలకు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకువచ్చేందుకు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ ఆదర్శ్ సుర భి మాట్లాడుతూ... కొత్త చట్టంలో మెరుగైన విషయాలు చేర్చడానికి, ఉపయోగపడే అంశాలపై సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది గా కోరారు. ఈ చట్టాలపై రాతపూర్వకంగా కలెక్టరేట్‌లో ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దొరల చట్టం తెచ్చి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని మండి పడ్డారు. ఆ ధరణి చట్టం వలన దొరల కుటుంబమైన కేసీఆర్, కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలకే మేలు జరిగిందన్నారు. వాళ్లకు అవసరం ఉన్నప్పు డు అందులో ఉన్న ఆప్షన్‌ని వాడుకొని ప్రభుత్వ భూములను వారి సొం తం చేసుకున్నారని విమర్శించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు

**హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సూచన**

**ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్**

**వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**



400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు, గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపం తో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసనుఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పానకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర విక్షణం రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, పేంటీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ అసమర్థత పాలన

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**



వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు రుణమాఫీ కి సంబంధించి నిర్దిష్టమైన నియమావళి చిత్తశుద్ధి లేకపోవడంతో లక్షా, లక్ష యాభై వేలు, రెండు లక్షల రుణాలున్న రైతులు బ్యాంకుల, వ్యవసాయ అధికారులు చుట్టూ తిరుగుతున్నారని, రెండు లక్షల పైన అదనపు అమౌంటు బ్యాంకులో చెల్లిస్తే రెండు లక్షల రుణ మాఫీ జరుగుతుందని చెబుతున్నారని ఇది పూర్తిగా అబద్ధమని ఏ.ఓ లు మాత్రం రైతుల రేషన్ కార్డులు, లోన్ అకౌంట్, ఆధార్ కార్డులు అప్లికేషన్ల తీసుకొని సెప్టెంబర్ మొదటి వారం వరకు వేచి ఉండాలని చెబుతున్నారని మొత్తంగా చూస్తే ఇప్పటిదాకా 50% మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని తీవ్రంగా విమర్శిస్తూ భేషరతుగా రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసేదాకా బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పోరాడుతామని పేర్కొన్నారు.వనపర్తి మున్సిపాలిటీలో త్రాగునీరు, కరెంటు ,రోడ్ల విస్తరణ అద్వాన స్థితిలో ఉందని ఏడు రోజులైనా త్రాగునీరు అందడం లేదని వర్షాకాలమే ఇలాగ ఉంటే వేసవి సంగతి దేవుడికేరుకని మున్సిపల్ కమిషనర్ ను సంప్రదిస్తుంటే ఆయన స్పందించడం లేదని అది మిషన్ భగీరథ సమస్య మా పరిధిలో లేదని తప్పించుకుంటున్నారని ఏఈలు డీఈ లకు ఫోన్ చేస్తే అటెండర్లు ఫోన్ ఎత్తుతున్నారని వనపర్తి లాంటి పెద్ద మున్సిపాలిటీకి ఇప్పుడున్న కమిషనర్ స్థాయి సరిపోదని మున్సిపాలిటీలో జరుగుతున్న సమస్యలపై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు స్పందించి సక్రమంగా తాగునీరు, కరెంటు, రోడ్ల విస్తరణ పనులు జరిగేటట్లు చూడాలని హితవు పలికారు.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన డిసిసిబి ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకొని వనపర్తి డిసిసిబి కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ. నడ్డా పిలుపు మేరకు బీజేపీ పార్టీ నియమావళి ప్రకారం ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమం రేపు ఆదివారం జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి మండల,పట్టణ,జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.